దశ
నిజం.. నిర్భయంగా..

సూర్యాపేటలో ఘనంగా సంతోషిమాత జన్మదిన వేడుకలు

దశ సూర్యాపేట ప్రతినిధి : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సంతోషిమాత జన్మదినం సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ అమ్మవారికి తెల్లవారుజామున 108 కలశము లతో అభిషేకం నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు బ్రాహ్మండ్లపల్లి మనోహర్ గుప్త దంపతులు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఖీ ఉత్సవం నిర్వహించి భక్తుల సహకారంతో తయారు చేయించిన వెండి గిన్నె, ప్లేట్లు, గ్లాసులు అమ్మవారికి సమర్పించారు. భక్తులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకున్నారు. సంతోషిమాతకు ఉద్యాపన వ్రతం, వడిబియ్యం, మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని- వెన్నెల్లో పారాయనం, నామకరణ మహోత్సవం, పవలింపు సేవ కార్యక్రమాలు నిర్వహించి మూడు రోజులుగా జరుగుతున్న జన్మదిన వేడుకలను పరిసమాప్తి చేశారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి

సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

దశ సూర్యాపేట ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో నాటినుండి నేటి వరకు యూత్ కాంగ్రెస్ కు పార్టీ అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ తోనే రాజకీయాల్లో ఉన్నతస్థాయి

పదవులను అలంకరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్, రాపర్తి శ్రీనివాస్, గండూరి రమేష్, అనంతుల యాదగిరి, నాయకులు నాగుల వాసు, శభరి, రుద్రంగి రవి, సాయి నేత, లింగస్వామి, సాజీత్ ఖాన్, వెన్న మధుకర్ రెడ్డి, పందిరి మల్లేష్, రాంబాబు, బొజ్జ సంజయ్, ఉపేందర్ సుదీర్, వినయ్, మధు, నవీన్, సందీప్, లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి రాఖ కట్టి శుభాకాంక్షలు తెలుపుతున్న గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్.
-(దశ, మేడ్చల్ మల్కాజిగిరి)

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సమేతంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. -(దశ, పెద్ద అంబర్ పేట)

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి కి అనాజ్ పూర్ గ్రామంలోని అతని స్వగృహంలో "రాఖీ" కట్టి ఆశీర్వదించిన అతని సోదరీమణులు మమత రెడ్డి..రూప రెడ్డి
-(దశ, అబ్దుల్లాపూర్ మెట్)

హైదరాబాద్ లో తన కుటుంబ సభ్యులతో బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు రక్షా బంధన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.
-(దశ, తుంగతుర్తి)

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

❖ డిఎస్పీ ప్రసన్న కుమార్

దశ సూర్యాపేట ప్రతినిధి : అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా వ్యభిచారం. జూదం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.పట్టణం లోని ఆర్వి హాస్పిటల్ పక్కన శ్రీశ్రీ నగర్ లో కొందరు వ్యక్తులు నామ సైదులు అనే వ్యక్తి ఇంటిని స్థావరంగా చేసుకొని జూదం ఆడుతున్నట్లు పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు, ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు వారి వద్ద నుండి 42 వేల నగదు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు జిల్లాలో ఎవరైనా బహిరంగంగా మద్యపానం చేసిన, జూదం, వ్యభిచారం, రాత్రి వేళల్లో ఆకతాయిలో పట్ల పోలీసులు ప్రత్యేక నిఘ ఉంచినట్లు తెలియజేశారు.

గద్దెరాగడి పద్మావతి కాలనీలో దొంగతనం

❖ *చోరికి గురైన 13 తులాల బంగారు ఆభరణాలు*

దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి : జిల్లాలోని గద్దెరాగడి ఏరియాలో గల పద్మావతి కాలనీలోని ఒక ఇంట్లో గుర్తుతెలియని దొంగలు దొంగతనం చేసి, 13 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, భూపాలపల్లి ఏరియాలో సింగరేణి ఉద్యోగం చేస్తున్న మేకల రాజయ్య రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గద్దెరాగడి పద్మావతి కాలనీలో నూతన ఇంటి నిర్మాణం చేసుకున్నాడు. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించేందుకు భూపాలపల్లి నుండి కుటుంబ సమేతంగా కొత్త ఇంటికి వచ్చి, పూజ అనంతరం రాత్రి అందరూ ఇంట్లో నిద్రించారు. ఉదయం లేచి చూసేసరికి ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడేసి ఉన్నాయి. అదేవిధంగా రాత్రి నిద్రపోయే ముందు బ్యాగులో పెట్టినటువంటి 13 తులాల బంగారు ఆభరణాలు కనబడలేదు. వెంటనే బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన బంగారం విలువ సుమారు 2,86,000 రూపాయల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. దొంగతనంపై అందిన ఫిర్యాదు మేరకు వెంటనే పోలీస్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల ప్రకారం దొంగలను పట్టుకునేందుకు సమీపంలో గల సీసీ కెమెరాలను పరిశీలించడం జరుగుతుందని, పోలీస్ సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి, తనిఖీలు చేయడం ప్రారంభించామని, త్వరలోనే దొంగలను పట్టుకుంటామని తెలిపారు.

యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.: కోరుకోప్పల నరేష్ గౌడ్

దశ, తుంగతుర్తి : యువజన కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తుంగతుర్తినియోజకవర్గపరిధిలోని నాగారం మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాకుబ్ వలి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి నిర్వహించారు. ఈ ఆయన సందర్భంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండలం కాంగ్రెస్ సీని యర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం నాయకులు ఆకుల ప్రతాప్, షేక్ సైదులు, దశరథ, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేయాలి

దశ, ఓయూ : ఆదివాసీల మూలాలు దెబ్బతినకుండా అస్తిత్వం కోసం ఆదివాసీలు నిరంతరం పోరాడుతూనే ఉండాలని మంత్రి సీతక్క అన్నారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్నిపురస్కరించుకొని ఓయూలో ఆదివాసి స్టూడెంట్ ఫోరం, ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసి ఉత్సవాల్లో భాగంగా ఆదివాసీలు తమ సాంస్కృతిక నృత్యాలతో, ఆటపాటలతో ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఉత్సాహంగా సందడి చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆదివాసీలు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాడాలని, ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో భారత రాజ్యాంగం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని, దాంతో రాజ్యాంగ పలాలు అందరికీ అందకుండా పోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కాలనీలో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రసిడెంట్ యం రమేష్ గారి సమక్షం లో (పోచమ్మ) అమ్మవారి దేవాలయ పునర్నిర్మాణం గురించి హనుమాన్ కమిటి సభ్యులము స్థానిక నాయకులు వడ్డేపల్లి విజేందర్ రెడ్డి కి 52.517/--రూలు చందా రూపంలో అందజేశారు . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పి. అమ్రేష్ జె. పార్వతి జె.ఆకాష్. లింగమ్మ. పి సరాస్వతి యన్. నాగలక్ష్మి యం.వసంత పి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.
-(దశ, పెద్ద అంబర్ పేట)

అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధి, ఒకటో వార్డు రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆదివారం జరిగే బోనాల పండుగ ఏర్పాట్లకు స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ 20,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.
-(దశ, పెద్ద అంబర్ పేట)

ఆదివాసి సంస్కృతిని భావితరాలకు అందిద్దాం

❖ *జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్*

దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి : ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, ఎంతో గొప్పతనం కలిగిన సంస్కృతిని కాపాడి, భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను ఆదివాసి సంఘాల నాయకులు గిరిజన సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.